भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर

ICAR-Central Institute for Cotton Research, Nagpur

An ISO 9001:2015 Certified Organisation

## పత్తి సాగు- పదవ వారపు సలహా, ఆగస్ట్ 13, 2026 నుండి 19 ఆగస్ట్ 2026 వరకు

## నేల ఆరోగ్యం, పోషణ, అలాగే చీడపీడలు మరియు తెగుళ్ల నిర్వహణపై సూచనలు

అధిక పత్తి దిగుబడులు సమతుల్యమైన నేల పోషకాలు, నీటి నిర్వహణ మరియు ముందుచూపుతో కూడిన, పర్యవేక్షణ ఆధారిత తెగుళ్ళు, వ్యాధుల నివారణపై ఆధారపడి ఉంటాయి. సమగ్రమైన మరియు ఏకీకృత పంట నిర్వహణ ప్రణాళికను అమలు చేయడం ద్వారా పంట సరైన పెరుగుదలను, బలాన్ని పొందుతుంది, పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి మరియు పంటను తీవ్రమైన తెగుళ్లు, వ్యాధుల నష్టం నుండి కాపాడుతుంది.

**నేల ఆరోగ్యం మరియు పోషక యాజమాన్యం:**

- **స్థూల పోషకాలను వాడటం:** పంట మార్పిడి, సేంద్రియ సవరణలు మరియు కవర్ క్రాప్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, మరియు విత్తే ముందు చేసే నేల పరీక్ష ఆధారంగా హేతుబద్ధమైన రసాయన ఎరువులను ఉపయోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచండి.
- **సూక్ష్మ పోషకాలను అందచేయుట:** అవసరమైనప్పుడు పిచికారీల ద్వారా ద్వితీయ మరియు సూక్ష్మపోషకాల లోపాలను (జింక్, బోరాన్, మాంగనీస్ మరియు మెగ్నీషియం వంటివి) ముందుగానే పరిష్కరించండి.

**సమగ్ర తెగుళ్ల యాజమాన్యం**

- **ముందు జాగ్రత్త చెరియలు:** మొక్కల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి మరియు తెగుళ్ల ఉధృతిని తగ్గించడానికి, సరైన క్షేత్ర పరిశుభ్రతతో పాటు విత్తన మరియు నేల చికిత్సలుగా జీవన పురుగుమందులు మరియు జీవన ఎరువులను వాడటం వంటి సమగ్ర సాగు పద్ధతుల ద్వారా నేల మరియు ఆకుల ద్వారా వ్యాపించే వ్యాధికారక జీవులను అదుపు చేయాలి.
- **ఆకులపై వ్యాపించే తెగుళ్లను అదుపు చేయడం:** గాలిలో అధిక తేమ ఉన్న ప్రాంతాలలో పొలాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి, మరియు వ్యాధి వేగంగా అభివృద్ధి చెంది వ్యాప్తి చెందడానికి పర్యావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే, సిఫార్సు చేయబడిన శిలీంధ్రనాశకాలను ఉధృతిని బట్టి వాడాలి.

**సమగ్ర పురుగుల యాజమాన్యం**

- **క్షేత్ర పరిశీలన నిర్వహించండి:** కాయతొలుచు పురుగులతో పాటు, రసం పీల్చే పురుగులు (తామర, పేనుబంక, పచ్చ దోమ మరియు నల్లి ) పర్యవేక్షించడానికి వారానికి ఒకసారి క్షేత్ర పరిశీలన చేయండి.
- **లింగాకర్షక బుట్టలు మరియు జీవ సంబంధిత పురుగుమందులను ఉపయోగించండి:** తల్లి రెక్కల పురుగుల ఉనికిని గమనించడానికి పొలం లో బుట్టలు పెట్టాలి, రెక్కల పురుగు గ్రుడ్డు పెట్టె సమయాన్ని గమనించాలి మరియు సేంద్రీయ, సహజ, లేదా మొక్కల ఆధారిత పురుగుమందులను వాడటానికి పంట మొదటి దశలోనే చూడాలి.
- **సహజ శత్రువులను సంరక్షించండి:** అన్ని రకాలా పురుగుమందులు బదులుగా ఎంపిక చేసిన పురుగుమందులను ఎంచుకోవడం ద్వారా అక్షింతల పురుగులు , లేస్‌వింగ్స్ మరియు బిగ్-ఐడ్ బగ్స్ వంటి ప్రయోజనకరమైన కీటకాలను కాపాడండి.
- **రసాయన పురుగుమందులను మితంగా వాడటం:** లేబుల్‌పై సిఫార్సు చేయబడిన రసాయన పురుగుమందులను చివరి ప్రయత్నంగా మాత్రమే ఉపయోగించండి; పురుగులు ఆర్థిక నష్ట పరిమితి స్థాయికు చేరినప్పుడు మాత్రమే వాటిని ఉపయోగించాలి.

भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर

**ICAR-Central Institute for Cotton Research, Nagpur**

An ISO 9001:2015 Certified Organisation

## పత్తి సాగు- పదవ వారపు సలహా, ఆగస్ట్ 13, 2026 నుండి 19 ఆగస్ట్ 2026 వరకు

| ఆంధ్ర ప్రదేశ్ | | గత వారంలో అసలైన వర్షపాతం (mm) | | | | | | | వచ్చే వారంలో వర్షపాతం అంచనా (mm) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆగస్ట్ | | | | | | | ఆగస్ట్ | | | | |
| | | 04 | 05 | 06 | 07 | 08 | 09 | 10 | 12 | 13 | 14 | 15 | 16 |
|  | గుంటూరు | 2 | 0 | 1 | 0 | | | | 0 | 0.5 | 0.2 | 0.6 | 0.8 |
| | ప్రకాశం | 2 | 0 | 0 | 0 | | | | 0.6 | 0.6 | 0.2 | 0.4 | 0.2 |
| వర్షపాతం మొత్తం మరియు రంగు | | 0.1 to 2.4 mm | | 2.5 to 15.5 mm | | 15.6 to 64.4 mm | | | | 64.5 to 115.5 mm | | 115.6 to 204.4 | |
| వర్షపాత వర్గం | | చాలా తక్కువ వర్షపాతం | | తేలికపాటి వర్షపాతం | | మోస్తరు వర్షపాతం | | | | భారీ వర్షపాతం | | అతి భారీ వర్షపాతం | |

**పంట పరిస్థితి**:

గుంటూరులో ప్రత్తి విత్తటం దాదాపు పూర్తయింది. మిగిలిన పొలాల్లో నేల తయారీ మరియు శుభ్రం చేసే పనులు పూర్తయ్యాయి; 60-75 మి.మీ మేర తగినంత వర్షం కురవగానే విత్తనాలు వేయడానికి అవి సిద్ధంగా ఉన్నాయి.

నంద్యాలలో, ముందుగా వేసిన పంట ప్రస్తుతం 38 నుండి 68 రోజుల వయస్సులో ఉండి, శాఖీయ మరియు పూత మొగ్గ దశలలో ఉంది. నేలలో తగినంత తేమ ఉండేలా చూసుకుని, ఒక వారంలో 70-80 మి.మీ మంచి వర్షం కురిసిన తర్వాతే విత్తనం వేయాలని సూచించడమైనది; అలాగే, తాత్కాలికంగా వర్షం లేని సమయాల్లో పంటను కాపాడుకోవడానికి లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున యూరియాను పిచికారీ చేయాలని సలహా ఇవ్వబడింది. పైపాటు ఎరువులు వేసుకోవాలి.

**సలహా**:

గుంటూరు ప్రాంతంలో, విత్తే సమయంలో నేల ద్వారా సంక్రమించే తెగుళ్లను (వేరు కుళ్లు మరియు బ్యాక్టీరియా ఎండు తెగులు) నివారించడానికి, రైతులు విత్తనాలకు 'కార్బాక్సిన్ 37.5% + థిరామ్ 37.5% DS' (కిలో విత్తనానికి 3.5 గ్రాములు) లేదా 'ఫ్లక్సాపైరోక్సాడ్' (కిలో విత్తనానికి 1.5 మి.లీ) లేదా 'టెట్రాకోనజోల్' (కిలో విత్తనానికి 1.5 మి.లీ) మందులతో విత్తన శుద్ధి చేసుకోవాలి. అలాగే, 'అజోటోబాక్టర్', 'PSB' మరియు 'KMB' వంటి జీవన ఎరువులను (కిలో విత్తనానికి 10 మి.లీ చొప్పున) లేదా 100 కిలోల పశువుల ఎరువుతో (FYM) కలిపిన 'ట్రైకోడెర్మా హార్జియానం' (హెక్టారుకు 2.5 కిలోలు) వాడాలి. మొలక దశలో సమస్యలు రాకుండా ఉండాలంటే, కనీసం 80-100 మి.మీ వర్షం కురిసిన తర్వాతే పంటను విత్తాలి; పొడి నేలలో విత్తడం చేయకూడదు. పంట ప్రారంభ దశలో కలుపు మొక్కల నివారణకు, ఎకరాకు 700 మి.లీ 'పెండిమెథాలిన్ 38.7 CS' మందును 200 లీటర్ల నీటిలో కలిపి, విత్తిన వెంటనే (మొక్కలు మొలకెత్తకముందే) పిచికారీ చేయాలి. అయితే, నేల పొడిగా ఉన్నప్పుడు ఈ మందును వాడకూడదు. విత్తిన 30 రోజుల లోపు ఎకరాకు 60 కిలోల P2O5 (భాస్వరం), 50 కిలోల N (నత్రజని) మరియు 20 కిలోల K2O (పొటాష్) ఎరువులను వేయాలి.

నంద్యాల ప్రాంతంలో, తాత్కాలిక వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు రైతులు లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున యూరియా లేదా 13-0-45 ఎరువును పిచికారీ చేసుకోవాలని సూచించడమైనది. రసం పీల్చే పురుగుల నివారణకు, ఎకరాకు ఒక లీటరు వేప నూనెను (200 లీటర్ల నీటిలో కలిపి) పిచికారీ చేయాలి. TSV వైరస్ వ్యాప్తిని నివారించడానికి పొలం గట్లపై ఉన్న కలుపు మొక్కలను తొలగించాలి.

भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर

**ICAR-Central Institute for Cotton Research, Nagpur**

An ISO 9001:2015 Certified Organisation

# పత్తి సాగు- పదవ వారపు సలహా, ఆగస్ట్ 13, 2026 నుండి 19 ఆగస్ట్ 2026 వరకు

| తెలంగాణ | | గత వారంలో అసలైన వర్షపాతం (mm) | | | | | | | వచ్చే వారంలో వర్షపాతం అంచనా (mm) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆగస్ట్ | | | | | | | ఆగస్ట్ | | | | |
| | | 04 | 05 | 06 | 07 | 08 | 09 | 10 | 12 | 13 | 14 | 15 | 16 |
|  | ఆదిలాబాద్ | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 4.2 | 3.4 | 3.6 | 2.6 | 3.2 |
| | వరంగల్ | 20 | 0 | 14 | 0 | | | | 1.2 | 2.4 | 1 | 1.5 | 2.2 |
| | ఖమ్మం | 67 | 0 | 15 | 0 | 7.4 | | | 0.7 | 1.1 | 0.6 | 1.3 | 4 |
| | కరీంనగర్ | 0.8 | 1.6 | 0 | 1.9 | | | | 1.6 | 2.2 | 0.7 | 0.8 | 0.8 |
| | మహబూబనగర్ | 3 | 0 | 2 | 0 | | | | 1 | 0.8 | 0.6 | 0.8 | 0.8 |
| వర్షపాతం మొత్తం మరియు రంగు | | 0.1 to 2.4 mm | | 2.5 to 15.5 mm | | 15.6 to 64.4 mm | | | | 64.5 to 115.5 mm | | 115.6 to 204.4 | |
| వర్షపాత వర్గం | | చాలా తక్కువ వర్షపాతం | | తేలికపాటి వర్షపాతం | | మోస్తరు వర్షపాతం | | | | భారీ వర్షపాతం | | అతి భారీ వర్షపాతం | |

**పంట పరిస్థితి:**

ఆదిలాబాద్‌లో, విత్తిన పంట 46 నుండి 51 రోజుల వయస్సులో, శాఖీయ దశ నుండి కాయలు ఏర్పడే దశలో ఉంది. ఈ నివేదిక కాలంలో N:P:K ఎరువులతో పైపాటు ఎరువుల వాడకం, అంతర సాగు, కలుపు తీయడం మరియు పురుగుమందుల పిచికారీ చేపట్టబడ్డాయి. రసం పీల్చే పురుగుల గమనించడం జరిగింది ఎలాంటి తెగుళ్లు గమనించలేదు.

వరంగల్‌లో, పంట 50 నుండి 60 రోజుల వయస్సులో, శాఖీయ దశ నుండి పూత దశకు చేరుకుంది. చేతితో వరుసల వారీగా కలుపు తీయడం/ఎద్దులతో లాగే దంతి లేదా గుంతకతో అంతర సాగు చేయడం మరియు రసం పీల్చే పురుగులను నియంత్రించడానికి పురుగుమందులను పిచికారీ చేయడం జరిగింది. పొలాల్లో గడ్డి మరియు వెడల్పాటి ఆకుల కలుపు మొక్కలు వ్యాపించాయి. తామర పురుగు, పేనుబంక మరియు పచ్చ దోమ ఆర్థిక నష్ట పరిమితి స్థాయికు దగ్గరలో కనిపించాయి. ఎటువంటి తెగుళ్లు గమనించలేదు

**సలహా:**

ఆదిలాబాద్‌లో, నేలలో తేమను కాపాడటానికి మరియు కలుపు నియంత్రణ కోసం రైతులకు క్రమానుగతంగా గుడెంచాలని సలహా ఇవ్వబడింది. నేల తేమగా ఉండి, చేతితో కలుపు తీయడం సాధ్యం కాని పక్షంలో, పొలంలో గడ్డి జాతి కలుపు మొక్కలు ఎక్కువగా ఉంటే క్విజలోఫాప్ ఇథైల్ 5% EC @ 2 ml/లీటరు నీటికి, లేదా వెడల్పాటి ఆకుల కలుపు మొక్కల కోసం పైరిథియోబాక్ సోడియం 10% EC @ 1.5 ml/లీటరు నీటికి, లేదా గడ్డి మరియు వెడల్పాటి ఆకుల కలుపు మొక్కలు రెండింటినీ నియంత్రించడానికి పైరిథియోబాక్ సోడియం 6% + క్విజలోఫాప్ ఇథైల్ 4% MEC @ 2-2.5 ml/లీటరు నీటికి వంటి కలుపు సంహారక మందులను వాడాలి. 19:19:19 (N,P&K) లేదా కాటన్ అక్ప్రేస్ను ఎకరానికి 2 కిలోల చొప్పున + మల్టీ-మైక్రోన్యూట్రియెంట్స్ (ఫార్ములా-4/6)తో కలిపి ఆకులపై పిచికారీ చేయండి. రసం పీల్చే పురుగులను నియంత్రించడానికి మరియు కొత్తగా ఏర్పడిన గులాబీ కాయతొలుచు పురుగు ఆడ పురుగులు గుడ్లు పెట్టకుండా నివారించడానికి, పంట వేసిన 45 రోజుల తర్వాత (45 DAS) లీటరు నీటికి 5 మిల్లీలీటర్ల చొప్పున వేప ఆధారిత పురుగుమందును నివారణ పిచికారీ చేయవచ్చు. రసం పీల్చే పురుగుల జనాభా ETని మించిపోతే, పంట వేసిన 60 రోజుల నుండి లీటరు నీటికి 0.4 గ్రాముల చొప్పున ఫ్లోనికామిడ్ 50 WGని పిచికారీ చేయవచ్చు.

వరంగల్‌లో, రైతులకు కలుపును నియంత్రించమని సలహా ఇవ్వబడింది. నేల తేమగా ఉండి, చేతితో కలుపు తీయడం సాధ్యం కాని పక్షంలో, పొలంలో గడ్డి జాతి కలుపు మొక్కలు ఎక్కువగా ఉంటే క్విజలోఫాప్ ఇథైల్ 5% EC @ 2 ml/లీటరు నీటికి, లేదా వెడల్పాటి ఆకుల కలుపు మొక్కల కోసం పైరిథియోబాక్ సోడియం 10% EC @ 1.5 ml/లీటరు నీటికి, లేదా గడ్డి మరియు వెడల్పాటి ఆకుల కలుపు మొక్కలు రెండింటినీ నియంత్రించడానికి పైరిథియోబాక్ సోడియం 6% + క్విజలోఫాప్ ఇథైల్ 4% MEC @ 2-2.5 ml/లీటరు నీటికి వంటి కలుపు సంహారక మందులను వాడాలి. రసం పీల్చే పురుగులను నియంత్రించడానికి మరియు కొత్తగా ఏర్పడిన గులాబీ కాయతొలుచు పురుగు ఆడ పురుగులు గుడ్లు పెట్టకుండా నివారించడానికి, పంట వేసిన 45 రోజుల తర్వాత (45 DAS) లీటరు నీటికి 5 ml చొప్పున వేప ఆధారిత పురుగుమందును నివారణ చర్యగా పిచికారీ చేయవచ్చు. రసం పీల్చే పురుగుల జనాభా ETని మించినట్లయితే, నాటిన 60 రోజుల నుండి లీటరు నీటికి ఫ్లోనికామిడ్ 50 WG @ 0.4 గ్రా లేదా డయాఫెంథియురాన్ 50 WP @ 1.25 గ్రా లేదా డైనోటెఫురాన్ 20 SG @ 0.4 గ్రా చొప్పున పిచికారీ చేయవచ్చు.